నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం
21 జులై 2025 పేజీలు : 08





## మంత్రి ఆనం ప్రత్యేక చొరవతో..
## సంగంలో ఐటీఐ కళాశాల ఏర్పాటుకు మార్గం సుగమం

ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :

మండల కేంద్రమైన సంగంకు గతంలో మంజూరైన ఐటీఐ తరగతుల నిర్వహణకు సంగం మండలం తరుణవాయు సమీపంలో భవనాలను రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం పరిశీలించారు. గతంలో రామనారాయణరెడ్డి ఈ ఐటీఐని మంజూరు చేయించారు. భవనాలు లేనందున ఈ ఐటీఐ కాలేజీని ఆత్మకూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో నిర్వహిస్తున్నారు. తరుణవాయిలో ల్యాంకో కంపెనీ వారు భవనాలు నిర్మించి ఉండగా.. రామనారాయణరెడ్డి చొరవ తీసుకొని వారితో మాట్లాడి భవనాలను ఐటీఐకి ఇచ్చేలా సమ్మతించారు. రామనారాయణరెడ్డి ప్రయత్నంతో సంగం ప్రభుత్వ ఐటీఐ కళాశాలకు తరుణవాయిలోని లాంకో ఫౌండేషన్ చెందిన భవనాలను కేటాయిస్తూ.. ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాయి. సంగం ఐటీఐ కళాశాలకు 'లగడపాటి వెంకట్రామానాయుడు ప్రభుత్వ ఐటీఐ, సంగం'గా పేరు మారుస్తూ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సంగం సమీపంలోని తరుణవాయి గ్రామంలో ఉన్న రూ.6.00 కోట్లు ఉన్న 2.15 ఎకరాల భూమి, భవనాలను సిఎస్ఆర్‌లో భాగంగా విరాళంగా ఇవ్వ డానికి ముందుకొచ్చిన లాంకో ఫౌండేషన్

-మిగతా 2లో



## జగన్‌కు అండగా ఉన్నవారిని ఇబ్బంది పెట్టేందుకే..
## లిక్కర్ స్కాం

మాజీ మంత్రి అనిల్ విమర్శ

నెల్లూరు, మేజర్‌న్యూస్ :

జగన్‌కు అండగా ఉన్నవారిని ఇబ్బంది పెట్టేందుకు లిక్కర్ స్కామ్ తెర మీదకు కూటమి ప్రభుత్వం తీసుకొని వచ్చిందని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఆరోపించారు. ఆదివారం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మీ ప్రభుత్వం అభివృద్ధి పనులు పక్కనపెట్టి డైవర్ట్ పాలిట్రిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. 50 వేల కోట్ల స్కామ్ అని మొదట్లో అన్నారని, ఇప్పుడు 2 వేల కోట్ల


>> 2లో..

## ప్రభుత్వ వసతి గృహం విద్యార్థుల కుమ్ములాట !



02 పేజీలో

- ఘనంగా గాండ్ల తెలికుల కులస్థుల ప్రతిభా పురస్కారాల అందజేత
- ఎంఎస్ఎంఈ కింద పరిశ్రమల ఏర్పాటుకు ప్రయత్నిస్తాం
- పోటీతత్వం పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపతాయి
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



## విద్యతోనే.. సమాజంలో ఉన్నత స్థానం

నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

తల్లిదండ్రులు వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని, ప్రతినిత్యం పిల్లల చదువులపై ప్రత్యేక దృష్టి సారించాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని పరమేశ్వరీ కల్యాణ మండపంలో అఖిల గాండ్ల, తెలికుల కులస్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు సహాయ సహకారాలతో టెన్త్, ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల అందజేతలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం గాండ్ల కులానికి చెందిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. గాండ్ల తెలికుల కులస్థులలో 10, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి అఖిల గాండ్ల, తెలికుల కులస్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగదు పురస్కారాలు అందజేశారు. అవార్డులు అందిస్తూ విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని ప్రోత్సహిస్తున్న సంఘ సభ్యులకు అభినందనలు తెలిపారు. గ్రోసు గోపాలయ్య, అనంతరం ఆయన కుమారుడు సుబ్బారావు అసోసియేషన్ తరపున మంచి సేవలు అందిస్తున్నారని చెప్పారు. తనకు చదువు అంటే ఎంతో ఇష్టమని, అందుకే పేద పిల్లల కోసం ప్రత్యేకంగా స్కూల్ ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు జీవితంలో

-మిగతా 2లో

# రాజరాజేశ్వరి అమ్మవారి శ్రావణమాసం మహెూత్సవ కరపత్రం ఆవిష్కరణ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్ట శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి శ్రావణ మాస మహెూత్సవ ఆహ్వానం కరపత్రాన్ని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ.. ఈనెల 25న శుక్రవారం నుండి ఆగస్టు 23వ తేదీ వరకు శ్రావణమాస మహెూత్సవాలు జరుగుతాయని తెలియజేశారు. తదుపరి శ్రావణమాస వివరాలు ఆగస్టు 8వ తేదీ మూడో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం, సామూహిక లక్ష కుంకుమార్చన ఈనెల 25న, ఆగస్టు 1, 8, 15, 22వ తేదీలలో శుక్రవారాలు జరుగుతాయన్నారు. కాత్యాని వ్రతం మంగళవారాలు, పూలంగి సేవ పల్లకి సేవ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఆగస్టు 22వ తేదీ శుక్రవారం ధాన్యంతో (వడ్లు) శ్రీ అమ్మవారికి ప్రత్యేక అలంకారం చేస్తారని, కావున భక్తులు శ్రీ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదల స్వీకరించి అమ్మవారి కృపా కటాక్షములు పొందాలని సహాయ కమీషనరు, కార్యనిర్వాహణాధికారి కోవూరు జనార్దన్ రెడ్డి తెలిపారు.

# ఆత్మకూరులో సమ్మెలో భాగంగా భారీ నిరసన ర్యాలీ




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వేతనాల సవరణ చట్టం కోసం మున్సిపల్ ఇంజనీరింగ్ ఉద్యోగుల ఆత్మకూరులో చేపట్టిన సమ్మె ఆదివారానికి నాలుగ వ రోజుకు చేరుకొని కొనసాగుతుండగా ఆదివారం సాయంత్రం వారు భారీ ర్యాలీ నిర్వహించారు. సిఐటియూ అనుబంధ సంఘాల నాయకులు, కార్మికులు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు..మున్సిపల్ కార్మికుల కనీస అవసరాలను గుర్తించి వేతన సవరణ చట్టాన్ని కొనసాగించాలని నినాదాలు చేస్తూ వారు ర్యాలీ కొనసాగించారు.. ప్రస్తుత ప్రభుత్వం గత ఎన్నికల్లో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చా లని సిఐటియు జిల్లా నాయకులు శివప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సిఐటియూ, మున్సిపల్ కార్మిక సంఘ నాటకులు కొండమూరు హాజరత్తయ్య, నాగయ్య, డేవిడ్ రాజు,పి. రాధ, హయత్ బాషా, శివప్రసాద్, నాగేంద్ర, గురవయ్య, చిన్నబాబు, రిజ్వాన్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుకు పాలాభిషేకం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు తట్టుపట్టి రమేష్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు ఆదివారం స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర ఆర్యవైశ్యులు, కావలి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి మొదటిగా పొట్టి శ్రీరా ములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి పాలాభిషేకం చేశా రు. అనంతరం తట్టపర్తి రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్యవైశ్య అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనముగా అమరావతిలో ఆరున్నర ఎకరాల స్థలాన్ని కేటాయించడం రాష్ట్రంలోని ఆర్యవైశ్యులు అర్పించదగ్గ విషయమని తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే కావలి నియోజ కవర్గం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కావలి పట్టణంలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించి వారికి అన్నదండలుగా ఉంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పొట్లూరు శ్రీనివాసులు ఆర్యవైశ్య ప్రముఖులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతి గృహం విద్యార్థులు కుమ్ములాట..

- అందుబాటులో లేని వార్డెన్ !
- ప్రభుత్వ హాస్టలపై పర్యవేక్షణ కరువు
- విద్యార్థులకు జరగరాని ప్రమాదం జరిగితే పరిస్థితి ఏంటి ?



**కలువాయి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కలువాయిలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహం లో శుక్రవారం రోజు రాత్రి కరెంటు పోవడంతో పదో తరగతి విద్యార్థులు 6, 7 తరగతుల విద్యా ర్థులను చితకబాదారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే వసతి గృహంలో విద్యార్థులకు సంక్షేమంగా ఉండాల్సిన వార్డెన్ కానీ, అందులో కాపలాదారు లేకపోవడంతో ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తుంది. మరుసటి రోజు విద్యార్థులు వారి తల్లిదండ్రులకు తెలియజే యగా.. తల్లిదండ్రులు స్థానిక జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దగ్గరికి వెళ్లి, మా పిల్లలను ఇంటికి తీసుకుపోతున్నామని తెలపడంతో.. ఇలాంటి ఘటన మరోసారి పునరావృతం కాకుండా ఆయన హామీ ఇవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు సర్దుకొని వెనుదిరిగి వెళ్ళినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే ప్రతిరోజు హాస్టల్ మెనూ ప్రకారం అరటి పండ్లు మిగిలిన విధంగా విద్యార్థులకు ఇవ్వాల్సి ఉండగా, హాస్టల్ విద్యార్థులే బస్టాండ్‌కి వెళ్లి అరటి పండ్లను తీసుకొని వస్తున్నారు. ఓ పక్క ప్రభుత్వం వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా చూడాలని చెబుతుంటే.. దానికి భిన్నంగా కలువాయి ఎస్సీ బాలుర హాస్టల్ తయారైంది. ఇప్పటికైనా జిల్లాస్థాయి ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు పునరా వృత్తం కాకుండా చూడాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

## జగన్‌కు అండగా ఉన్న వారిని
## ఇబ్బంది పెట్టేందుకే తెరమీదకు లిక్కర్ స్కామ్

*(మొదటి పేజీ తరువాయి)*

స్కామ్ జరిగిందని రోజుకో మాట చెబుతున్నారన్నారు. చంద్రబాబు హయాంలో కంటే జగన్ హయాంలోనే ప్రభుత్వానికి 8వేల కోట్ల ఆదాయం వచ్చిందని వివరించారు. మద్యం షాప్స్ తగ్గించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచితే స్కామ్ చేసినట్టాని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఒక్క డిస్టలరికి కూడా అనుమతి ఇవ్వలేదని తెలిపారు. 2023 చివర్లో లిక్కర్ స్కామ్‌లో చంద్రబాబు మీద కేసు బుక్ అయిందని చెప్పారు. కేసులు ఎలా నమోదు చెయ్యాలో కూడా పోలీసులకు లాయర్లే చెబుతున్నారని, జగన్మోహన్ రెడ్డి, అయన అనుచరులు మీద అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారు. కేసులు పెట్టి జైలుకి పంపితే మేము ఇంకా బలంగా తయారవుతామని అన్నారు. పెద్దిరెడ్డి కుటుంబం అంటేనే చంద్రబాబుకి భయం అందుకే మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసి శునకానందం పొందుతున్నారు. ఇది నిలబడే కేసు కాదని తెలిపారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని అణచివేయాలని మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశారని ఆరోపించారు. ఆధారాలు లేకుండానే ఎంపీ మిథున్‌ని అరెస్ట్ చేశారని, అధికారం శాశ్వతం కాదని పోలీసులు గుర్తు పెట్టుకోవాలన్నారు. ఎస్పీలు సైతం ఉద్యోగాలు చేయలేక లూప్‌లైన్‌లోకి వెళ్తున్నారు. ఇలాంటి కక్ష రాజకీయాలను ఎప్పుడూ చూడలేదని, ఇవాళ అధికారం మీది.. రేపు అధికారంలో మేముంటామని గుర్తు చేసుకోవాలన్నారు. భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని మసలుకుంటే మంచిదని, లేదంటే మీ మీద కూడా కేసులు ఉంటాయని హెచ్చరించారు.

## సంగంలో ఐటీఐ కళాశాల ఏర్పాటుకు మార్గం సుగమం



*(మొదటి పేజీ తరువాయి)*

ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎప్పటి నుంచో భవనాలు లేక ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో కొనసాగుతున్న సంగం ఐటీఐ కళాశాలకు మంత్రి చొరవతో స్వంత భవనాలు సమాకూరాయి. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక కృషి, కార్యదక్షతతో రూపురేఖలు మారనున్న సంగం ఐటీఐ కళాశాల అని, విద్యార్థుల కష్టాలు తీరనున్నాయని అందరూ భావిస్తున్నారు. ఈ భవనాలను మంత్రి ఆనం అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పరిశీలించి చర్చించి పలు సూచనలు చేశారు.

## విద్యతోనే సమాజంలో ఉన్నత స్థానం



*(మొదటి పేజీ తరువాయి)*

ఉన్నత స్థాయికి చేరి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. గాండ్ల కులస్థుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు, నారా లోకేష్ కట్టుబడి ఉన్నారన్నారు. ఈ సందర్భంగా గోపాలయ్యతో తనకున్న అను బంధాన్ని గుర్తు చేసుకున్నారు. వృద్ధాశ్రమంలో తాను చేసిన కార్యక్రమా లను వివరించారు. గాండ్ల, తెలికుల కులాల యువతకు ఉపాధి అవకా శాలు కల్పించేలా ఎంఎస్ఎంఈ కింద పరిశ్రమల ఏర్పాటుకు ప్రయత్ని స్తామన్నారు. తప్పకుండా ప్రభుత్వం తరఫున ఏం చేయగలమో చేస్తామని స్పష్టం చేశారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులను ప్రోత్సహించేలా అవార్డులు ఇవ్వ డం సంతోషంగా ఉందన్నారు. కులాన్ని బలోపేతం చేసుకుంటూనే వారికి ప్రోత్సాహకాలు అందజేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు మాట్లాడుతూ.. విద్యార్థులను ప్రోత్సహించేందుకు క్రమం తప్పకుండా పురస్కారాలు అందిస్తున్నామన్నారు. సుమారు 31 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. వీటిని సద్విని యోగం చేసుకుని విద్యార్థులు మంచిస్థాయికి రావాలన్నారు. కార్యక్ర మంలో గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు గిద్దలూరు ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శి తిరుపతి హరగోపాల్, కుల సంఘ నాయకులు, టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, గుడి హరిరెడ్డి, ముంగమూరు చైతన్య, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాయకులందరి కృషితో ఇంటింటికి టీడీపీ విజయవంతం

- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం
- కార్యకర్తల కష్టంతోనే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతం
- జెండా మోసే కార్యకర్తను విస్మరించే ప్రసక్తే లేదు
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పాలన సాగిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. జులై 2న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా కోవూరు నియోజకవర్గంలో 1లక్ష గడపలు పూర్తయిన సందర్భంగా ఆదివారం బుచ్చిరెడ్డిపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష గడపలు పూర్తి కావడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గ స్థాయి నాయకుడి దగ్గరి నుంచి గ్రామస్థాయి కార్యకర్త వరకు అందరి కష్టంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. నాయకులు, కార్యకర్తల సమన్వయంతో సమష్టి కృషితో డోర్ టు డోర్ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందన్నారు. కార్యకర్తలు ఏదైనా ఇబ్బందులు ఉంటే తప్పకుండా ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని రావాలని, ఎవరూ అలగాల్సిన పనిలేదని ఆయన స్పష్టం చేశారు. తాము అందుబాటులో ఉండి నాయకులు, కార్యకర్తల సమస్యలకు తప్పకుండా పరిష్కారం చూపుతామన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ... జెండా మోసే కార్యకర్తలు, నాయకుల కష్టంతో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా 1 లక్ష గడపలు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 80 శాతం అమలు చేశారని వివరించారు. బుచ్చి మండలంలో అత్యధికంగా 36 వేల ఇళ్లను పూర్తి చేసుకున్నామని చెప్పారు. గత ఐదేళ్లలో కార్యకర్తలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తమకు తెలుసని, వారికి తగిన గౌరవం తప్పకుండా ఉంటుందన్నారు. అలాగే కొత్తగా పార్టీలో చేరేవారితో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎవరూ అలగడం వంటివి చేసి చులకన కావొద్దని వివరించారు. తమ కోసం పనిచేసే వారిని ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటామని స్పష్టం చేశారు. పార్టీ నాయకులత మధ్య సయోధ్యకు, కార్యకర్తల సమస్యలు పరిష్కరించేందుకే కోఆర్డినేటర్లు పనిచేస్తున్నారన్నారు. కేడర్ అంతా నిత్యం ప్రజల్లో ఉండాలని ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ ఛైర్మన్ యరటపల్లి శివకుమార్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, టిడిపి నాయకులు బత్తల హరికృష్ణ, ఎంవి శేషయ్య, కెవి శేష్యయ్య, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, టీడీపీ బూత్ కమిటీ కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

# అర్ధవార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించిన ఎస్పీ






**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెల్లూరు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదివారం అర్ధవార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థ, పోలీస్ శాఖ సమ న్వయంతోనే ప్రజలకు సత్వర న్యాయం అందుతుందని, తద్వారానే ప్రజలకు ఇరు వ్యవస్థల పైన నమ్మకం కలుగుతుందని తెలియజేశారు. సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించి ప్రజా జీవన విధానంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పాడమే బాధ్యతగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా కొత్త చట్టాలు అమలులో ఉన్నందున వాటిని క్షుణ్ణంగా అవగాహన పొందాలని, అందుకు ఇరు శాఖల సమన్వయం కొరకు తగిన సలహాలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, ఆస్తి సంబంధిత నేరాలు ఇతర కేసుల నమోదు, చేదనల గురించి సర్కిల్ వారీగా పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించి, సిడి ఫైల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలని, ఆయా పోలీస్ అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మిగిలినప్పుడే పోలీసులు పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుందన్నారు. రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించి, రోడ్డు ప్రమాదాలను తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని, ఇతర ప్రభుత్వ విభాగాలతో కలిసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు తీసుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాంగ్ రూట్లో వచ్చు వాహనాలపై ఓవర్ లోడ్, త్రిబుల్ రైడ్, హెల్మెట్ లేకుండా, రోడ్డు నిబంధనలు పాటించని వాహనదారులపై ఫైన్‌లు విధించాలని ఆదేశించారు. ఫాస్ట్ ట్రాక్ కేసులపై ప్రత్యేక దృష్టి సాధించి నిందితులకు శిక్ష పడేలా చూడాలని సూచించారు. అదేవిధంగా కేసుల చేదింపునకు, పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు, మెలకువలను అధికారులకు దిశానిర్దేశం చేశారు. గంజాయి మట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణా తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయాలని, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్ పెంచాలని, తద్వారా నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు సులువవుతాయని సూచించారు. సైబర్ నేరాలు మరియు మాదకద్రవ్యాల అనర్థాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, బాల్య వివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలలో చైతన్యం కల్పించాలని కోరారు. అనంతరం జిల్లాలో పెండింగ్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, ఫోక్సో, రేప్ కేసులు, డికాయిటీ, రాబరీ, ప్రాపర్టీ, వాహనాల దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సిఆర్‌పిసి కేసులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించిన పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్బి డబ్ల్యు, ఎన్‌డిపిఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, లీగల్ అడ్వైజర్ శ్రీనివాస్‌రెడ్డి, పిపీలు, ఎస్‌బి, టౌన్, రూరల్, కావలి, ఆత్మకూరు, కందుకూరు, ఉమెన్ పిఎస్, ఏఆర్, ట్రైనింగ్ డిఎస్పీలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## యాక్సిస్ బ్యాంకులో 15 కోట్లు దోపిడీ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఫేక్ కంపెనీలను సృష్టించి ఎస్సీ, ఎస్టీలను సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా చూపి మోసం చేసి.. అతనిపై కేసు నమోదు చేసి 8నెలలు అయినా ఎలాంటి చర్యలు లేవని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య పేర్కొన్నారు. ఆదివారం యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నెల్లూరులోని వెన్నెలకంటి రాఘవయ్య భవన్‌లో బాధితులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య మాట్లాడుతూ.. ఈ కుంభకోణంపై సీఐడీ విచారణ జరిపించి, నిందితులను అరెస్టు చేసి, భాదితులకు న్యాయం చేయాలన్నారు. లేకుంటే ప్రత్యక్ష పోరాటం కూడా చేసేందుకు వెనుకాడమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కుంభకోణం వెనుక కొంతమంది బ్యాంకు సిబ్బంది పాత్ర కూడా ఉందని, నిందితులు జాలి వాసుదేవనాయుడు, అల్లాభక్షు, శివ, వెంకట్‌లను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. భాదితులు చలంచర్ల లక్ష్మీనారాయణ, ఆయన భార్య జరిగిన మోసాన్ని వివరించి భోరున విలపించారు. విలేకర్ల సమావేశంలో సంఘం జిల్లా చైర్మన్ రాపూరు కృష్ణయ్య, జిల్లా అధ్యక్షులు మానికల మురళీ, ప్రధాన కార్యదర్శి మాకాని రవీంద్ర, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష పాల్గొన్నారు.

## 8వ డివిజన్‌లో పర్యటించిన వేమిరెడ్డి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** స్థానిక 8వ డివిజన్ పరిధిలోని రామచంద్రపురంతలో ఆదివారం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పర్యటించారు. స్థానిక ప్రజలను కలిసి అక్కడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా నూతన రామాలయం నిర్మాణానికి సంబంధించి అడ్డంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని, ఆలయ శాశ్వత నిర్మాణం కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డిని స్థానిక ప్రజలు కోరారు. వెంటనే స్పందిచి విద్యుత్‌శాఖ అధికారులకు ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని సూచించారు. అలాగే 9వ డివిజన్ పరిధిలోని ఆర్.కే పురంలో విద్యుత్ అధిక వోల్టేజ్ సమస్యలతో ఇళ్లలోని విద్యుత్ పరికరాలు కాలిపోతున్నాయని స్థానికులు వేమిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి వెంటనే పాత ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి నూతన హెవీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌ల నాయకులు ఏలూరు సంజయ్ నాయుడు, పాలూరు శ్రీనివాసులు, పిచ్చయ్య, తిరుపతయ్య పాలురు వెంకటేశ్వర్లు పాతసాని సుబ్బారావు పాల్గొన్నారు.

## 22 నుంచి అమ్మవారికి ఆషాడ మాస సారే సమర్పణ

**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గంగపట్నంలో వెలసిన శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఆషాఢమాసం సందర్భంగా ఆదివారం శ్రీ అమ్మవారికి వివిధ రకాలకూరగాయలు, పండ్లతోశాఖాంబరి అలంకారం నిర్వహించారు. ఉభయకర్తలుగా కొలపర్తి రమేష్, సువర్ణలక్ష్మిలు వ్యవహరించడం జరిగిందని ఆలయ ఈో తాతా శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి శ్రీ అమ్మవారి దర్శనార్థం విచ్చేసి ఆలయ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగు సౌకర్యాలు ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. 22వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలకు అమ్మవారికి ఆషాఢ మాససారె సమర్పించబడు కార్యక్రమం మహిళా భక్తులచే తఅత్యంత వైభవంగా నిర్వహించబడునని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామంలోని శ్రీ అమ్మవారి రథం దగ్గర నుండి మేళతాళాలతో ఊరేగింపుగా అమ్మవారి దేవస్థానం వరకు సారె సమర్పించబడు కార్యక్రమం జరుగునని, మహిళా భక్తులకు తిరిగి సారె సమర్పించబడును. కావున యావన్మంది భక్తులు పాల్గొని అమ్మ వారికి సారె సమర్పించి శ్రీ అమ్మవారిని దర్శించి తరించ గలరని కోరారు.



## ఎమ్మెల్సీ పర్వతరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన మహబూబ్ బాషా

**నెల్లూరు, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైన షేక్ మహబూబ్ బాషా పలువురు వైఎస్ఆర్సిపి నేతలతో కలిసి ఆదివారం చంద్రశేఖర్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మహబూబ్ బాషా కి అభినందనలు తెలియజేశారు. వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సహకారంతో తనకు ఈ పదవి లభించిందని మహబూబ్ బాషా తెలిపారు. భవిష్యత్తులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సూచనల మేరకు కార్మికుల సమస్యలు పరిష్కార దిశగా పనిచేస్తూ నగర నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి నగర నియోజకవర్గ ఇన్ చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గెలుపు దిశగా పనిచేస్తానని తెలిపారు.

# రహదారులు.. నరకానికి నకల్లు

**ప్రతి చోటా గుంతలు**

**ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**

**గుల్ల అవుతున్న ఒళ్ళు..**

**ప్రమాదాలు జరిగితే కానీ పట్టించుకోరా.?**





**కలువాయి.20 (మేజర్ న్యూస్):** ప్రస్తుతం పలు ప్రాంతాల్లో రహదారులు నరక దారులుగా మారుతున్నాయి.ఆగ్రామం నుండి కలువాయి కి వెళ్లాలంటే అమ్మో ఆ రోడ్డపై ప్రయాణించడం కష్టమేనని వాహనచోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ రహదారిలో ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నా ఇటు అధికారులు గానీ.అటు పాలకులుగానీ పట్టించుకోవడం లేదని ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. గుంతల రోడ్లపై ప్రమాదాలు జరిగే అవకాశం మెండుగా ఉన్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారూ. మండల పరిధిలోనే తెలుగు రాయపురం. కొలవపల్లి. నూకన పల్లి మీదుగా ద్విచక్ర వాహనం మీద కలువాయ కి చేరుకోవాలంటే సమయం వృధా అవ్వడమే కాకుండా అత్యవసరంగా వెళ్లాలంటే అదుపుతప్పి రోడ్డు మీద పడాల్సిన సంఘటనలు జరుగుతున్నా పాలకులు అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదని పలు వురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో అడుగుకో గుంతతో అతుకుల బొంతగా ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో తూతూ మంత్రంగా చిన్నచిన్న ప్యాచ్ వర్క్లు చేసినా కొద్ది రోజులకే మళ్లీ గుంతలు బయటపడుతున్నాయి.దీంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో ప్రయాణికులు ఆ రోడ్డు పై ప్రయాణమంటేనే వాహన చోదకులు బెంబేలెత్తి పోతున్నారు. దీంతో వాహనదారులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని వాహనాలను నడపాల్సివస్తోంది. వెంటనే సౌకర్యంతమైన హరహదారిని పూర్తి చేసి సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్రంలో ప్రజారంజక పాలన అందించిన కూటమి ప్రభుత్వం : తుమ్మల



**ఆత్మకూరు,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం ప్రజారంజకపాలన అందించిందని ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు నిర్ణయం, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారా యణరెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు పట్టణంలోని 9,15వార్డుల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటా పర్యటించారు. మున్సిపల్ చైర్పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, తెలుగుదేశం నాయకులతో కలిసి చంద్రారెడ్డి ఈరెండు వార్డుల్లో ఇంటింటికెళ్ళి కూటమి ప్రభుత్వం అందించిన, అమలుచేసిన సంక్షేమకార్యక్రమాలు, సాధించిన అభివృద్ధిని వివరించే కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. వారికి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలనుగురించి వివరించారు. ఈసందర్భంగా చంద్రారెడ్డి ప్రసంగిస్తూ గత సంక్షోభపాలననుండి ఏడాదిక్రితం సంక్షేమపాలనకు ప్రజలు అవకాశం కల్పించారన్నారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళాతీయించిన పరిస్థితినుండి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గట్టెక్కిస్తూ అభివృద్ధి సాధిస్తున్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన పథకాలను అమలులోకి తెస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, దీర్ఘకాలికవ్యాధిగ్రస్థులు తదితరులకు పెన్షన్లను గణనీయంగా పెంచి ప్రతినెలా 1వతేదీనాడే ఠంఛనుగా ఇంటింటికి సిబ్బంది వెళ్ళి పంపిణీచేసేలా అమలుచేస్తున్నారని, మహిళలకు గ్యాస్సిలిండర్లను ఉచితంగా ఇస్తున్నారని, బడుల్లో చదివే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాల్లో తల్లికివందనం నగదు జమచేశారని, ఈనెలలో రైతులకు అన్నదాతసుఖీభవ పథకంద్వారా నిధులు జమచేయనున్నారని, ఆగస్టు15నుండి మహిళలకు ఉచిత బస్సౌకర్యం కల్పించనున్నారని, ఆడబిడ్డనిధి తదితర పథకాలను కూడా త్వరలో అమలుచేయనున్నామని చంద్రారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఘోరంగా దెబ్బతిన్నరోడ్లకు మరమ్మత్తులు చేయించామని, సిసిరోడ్లు నిర్మించామని, రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణాలు ప్రారంభించి శరవేగంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొంటూ అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా సాగేలా అనుభవజ్ఞుడు, పాలనాదక్షుడు చంద్రబాబునాయుడు చేస్తున్నారని, ఈ ఏడాదిలోనే ప్రజలకు సుపరిపాలన అందించారని, మిగతా నాలుగేళ్ళలో రాష్ట్ర సర్వతోముఖా భివృద్ధికి, పేదరికనిర్మూలనకు చర్యలు తీసుకోనున్నారని, ఆత్మకూరు నియోజకవర్గంలో అనూహ్యంగా నిధులు సాధిస్తున్న సీనియర్ నేత, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రగతిని పట్టాలెక్కించి పరుగులు తీయిస్తున్నారని చంద్రారెడ్డి పేర్కొంటూ ప్రజలు నిత్యం ఆశీస్సులం దజేస్తుండాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కొప్పోలు చిన్నపురెడ్డి, పి.సాగర్, తోట సందీప్, వేళ్ళ సుమతి, పి.సామ్రాజ్యం, తోట అనిల్కుమార్, హరి, మోజెష్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె



**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాలను వెంటనే పెంచాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు, ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు మద్దతుగా ఆత్మకూరులో కూడా సిఐటియు అనుబంధ మున్సిపల్ ఉద్యోగుల,కార్మికుల సంఘం ఆధ్వర్యంలో కార్మికులు బుధవారం అర్ధరాత్రినుండి సమ్మెకు దిగారు. ఆదివారంకు ఈసమ్మె నాలుగవరోజుకు చేరుకొని కొనసాగుతుంది. వారంతా మున్సిపల్ కార్యాలయం ఎదుట స్థానిక సిఐటియు, సిపిఎం, అనుబంధ మున్సిపల్కార్మికుల సంఘ నాయకులతో కలిసి శిబిరంలో బైఠాయించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమ స్యలపట్ల నిర్లక్ష్యంగా ఉందని విమర్శించారు. నాలుగురోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత విచారకరమన్నారు. కొంతకాలంగా తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజనీరింగ విభాగం ఉద్యోగులు, కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోనందున తాము కూడా ఆత్మకూరులో సమ్మెకు నిర్ణయించామన్నారు. జివోనెంబర్ 36ప్రకారం మున్సిపల్ కార్మికులకు ఇచ్చే 21వేలరూపాయల వేతనం ఇంజనీరింగ్ కార్మికులకు కూడా ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగవి రమణ వయోపరిమితి 60నుండి62 సంవత్సరాలకు పెంచాలని, ప్రభుత్వం అందించే సంక్షేమపథకాలను వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులు వీధిదీపాలు, వాటర్సరఫరా, పబ్లిక్హెల్త్ విభాగాల్లో పనిచేస్తున్నారని, వారు సమ్మె చేస్తే ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. మున్సిపల్శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చొరవతీసుకోవాలని వారు కోరారు. ఎలాంటి షరుతులు లేకుండా ప్రభుత్వసంక్షేమపథకాలను కార్మికులకు వర్తింపజేయాలని, 17రోజుల సమ్మెకాలపు ఒప్పందాలైన రిటైర్మెంట్బెనిఫిట్స్, ఎక్స్గ్రేషియా 5లక్షలనుండి 7లక్షలకు పెంపు, తదితర హామీల జివోను విడుదలచేయాలని వారు కోరారు. చట్టబద్దమైన సెలవులు అమలు చేయాలని, ఎన్ఎంఆర్, బదిలీ, కోవిడ్, క్లాబ్డ్రేవర్లకు జివో 36ప్రకా రం జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందిం చాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు జి.వి.శివప్రసాద్, పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్రాజు, సిఐటియు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆత్మకూరు నాగయ్య, కొండమూరు హజరత్తయ్య, మున్సిపల్ మాజీ వైస్చైర్మెన్ షేక్ సంధాని, మున్సిపల్ కార్మికనాయకులు జి.నాగేంద్ర,గురవయ్య, దేవరపాటి చిన్నబాబు, రిజ్వాన్, ఇంజనీరింగ్ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలుచేస్తున్న కూటమిప్రభుత్వం

### -టిడిపి రాష్ట్ర నాయకుడు దావా

**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేస్తున్నది తమ కూటమిప్రభుత్వమని, ఆత్మకూరును అభివృద్ధిపథంలో నిలుపుతున్నది తమ నేత రాష్ట్రదేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అని రాష్ట్ర తెలుగుదేశం నాయకుడు దావా పెంచలరావు పేర్కొన్నారు. ఆయన సుపరిపాలనలోతొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా మంత్రి ఆనం ఆదేశాలమేరకు మండలంలోని కరటంపాడు మజరా సాతానుపల్లిలో ఇంటింటా పర్యటించారు. అందరికీ ఈ ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో అమలుచేసిన సంక్షేమపథకాలు, సాధించిన అభివృద్ధి గురించి తెలిపే కరపత్రాలను అందరికీ పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్పెంపు, మెగా డిఎస్సి, తల్లికివందనం, ఉచితగ్యాస్ సిలిండర్ల పంపిణీ తదితర పథకాలను తమ ప్రభుత్వం అమలుచేసిందని, ఈనెలలో రైతులకు అన్నదాతసుఖీభవ పథకం అమలుకానుందని, ఆగస్టు15నుండి మహిళలకు ఉచితబస్సౌకర్యం లభించనుందని, అనంతరం ఆడబిడ్డనిధి పథకం అమలుకానుందని, అభివృద్ధిపరంగా అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, రోడ్డు



నిర్మాణాలు, మరమ్మత్తులు జరిగాయని, ఇంకా జరుగనున్నాయని ఆయన వివరించారు. ఒక్క ఏడాదిలోనే ఈకార్యక్రమాలు నిర్వహించి తొలిఅడుగు వేశామని, రానున్న నాలుగుసంవత్సరాల్లో అన్ని సంక్షేమఫలాలను అందిస్తామని, అన్నిప్రాంతాల అభివృద్ధి సాధిస్తామని పెంచలరావు పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గతంలో వేలాదికోట్లరూపాయలతో అభివృద్ధిని పరుగులు తీయించారని, మళ్ళీ ఈ ఏడాదిలో వందలాదికోట్లు నిధులు సాధించి ప్రగతిని పట్టాలెక్కించారని దావా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సోమశిల ఉత్తరకాలువ వైస్చైర్మెన్ పూనుగుంట ధనుంజయ, సర్పంచ్ పూనుగుంట రేవతి, తెలుగుదేశం నాయకుడు పూనుగుంట శ్రీరాములు, గట్టుపల్లి పెంచలరావు, దివానపు పురంధర్, శ్రీహరి, ప్రవీణ్, పలువురు కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ఎమ్మెల్యేగా నా కర్తవ్యం





- ఎస్సి,ఎస్టిలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించండి
- పేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించడమే టిడిపి విధానం
- కార్యకర్తల ఆదరాభిమానాలే నా బలం
- కొత్త, పాత నాయకుల సమన్వయంతో పార్టీని బలోపేతం చేసుకుందాం
- 1 లక్ష ఇళ్లకు తిరిగి ఏడాది పాలనలో ప్రభుత్వ పురోగతి వివరించిన పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**ఇందుకూరుపేట, మేజర్ న్యూస్ :** నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకం కావడానికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ల "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమాన్ని రూపకల్పన చేశారన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి .ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఇందుకూరు పేట మండలంలోని గంగపట్నం, రాముడు పాళెం గ్రామాలను పర్యటించారు.ఇంటిటికెళ్ళారు. ప్రజల యోగ క్షేమాలు విచారిస్తూ ప్రభుత్వ పథకాల అమలు తీరు గురించి ప్రజాభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలు ఓపికగా విన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ రాముడు పాళెం గ్రామ ఎస్టీ కాలనీలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానిక సర్పంచ్ మరియు అధికారులను ఆదేశించారు.సచివాలయ సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకొని నిరక్షరాస్యులైన ఎస్సి, ఎస్టీలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని కోరారు. గతంలో స్థానిక నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి చొరవతో గిరిజనులకు 450 ఆధార్ కార్డులు ఇప్పించిన విషయాన్ని ప్రస్తావిస్తూ స్థానిక నాయకులు, అధికారులు ఆధార్,రేషన్ కార్డులు లేనివారిని గుర్తించి వారికి ఆధార్ ఇప్పించి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమం ద్వారా లక్ష ఇళ్లకు వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించిన కోవూరు నియోజకవర్గ పార్టీ శ్రేణులకు ఆమె ధన్యవాదాలు తెలియ చేశారు. పార్టీ మరియు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలలోనికి తీసుకెళ్లడంలో వివిధ హొదాలలో వున్న పార్టీ శ్రేణులది కీలక పాత్ర అని తనకు అండగా నిలుస్తున్న టిడిపి నాయకులు మరియు కార్యకర్తలను ఆమె అభినందించారు.కొత్త పాత నాయకులు పరస్పర సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పేదలకు పక్కా గృహాలు నిర్మించడంలో ప్రభుత్వం విధి విధానాలు రూపొందిస్తుందని పాత ఇళ్ల మరమ్మత్తులతో పాటు త్వరలోనే కొత్త ఇళ్ళు నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రకటించిన సూపర్ సిక్స్ లో ఇప్పటికే 80 శాతం అమలు చేశామన్నారు. గతంలో గంగపుత్రులకు వేట నిషేధ సమయంలో 10 వేలు యిస్తుంటే కూటమి ప్రభుత్వంలో మత్స్యకారులకు 20 వేలు యిచ్చి ఆదుకున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు.ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిన పెన్షన్ పెంపు, దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు ఉచిత సిలెండర్లు,తల్లి వందనం పథకం పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ నెలలో అన్నదాత సుఖీభవ, ఆగష్టు 15 న అమలు చేయనున్న మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాలు అమలు చేసి మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకిఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరు పేట టిడిపి మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు రావెళ్ల వీరేంద్ర నాయుడు,చెంచు కిషోర్ యాదవ్, కోడూరు కమలాకర్ రెడ్డి, బండ్ల మల్లికార్జున, ఉదయ్ మరియు స్థానిక గ్రామ నాయకులు పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని

# కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా అరెస్టు చేసింది

### టీడీపీ పార్టీ రాక్షస పాలన పై తీవ్రంగా విరుచుకు పడ్డ

### : ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్ న్యూస్ :**మద్యం కేసు అంటూ ఎంపీ మిథున్ రెడ్డిని కూటమి ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా అరెస్టు చేసిందని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైయస్ఆర్సీపీ నేతలే టార్గెట్ గా వారిపై అక్రమ కేసులు బనయిస్తుందని విమర్శించారు. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని మద్యం కేసు అంటూ ఒకటి సృష్టించి ఎలాంటి ఆధారాలు లేకపోయినప్పటికీ కేవలం కక్షపూరితంగానే.. అరెస్టు చేశారని మండిపడ్డారు. ఈ అక్రమ అరెస్టు సభ్య సమాజం తలదించుకునేలా రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీని ప్రజలు అసహ్యించుకునేలా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరు జిల్లాలో వైఎస్సార్ సీపీకి బలమైన నేతలుగా ఉన్న పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలని చంద్రబాబు నాయుడు ఈ విధమైన కుట్రలకు తెరలేపారని అని అన్నారు. అయితే గతంలో చంద్రబాబు నాయుడు సొంత జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఉనికి కోల్పోయేలా చేసిన చరిత్ర పెద్దిరెడ్డి కుటుంబానిదే అన్నారు. ఆ కక్ష్య సాధింపు చర్యల్లో భాగంగానే ఈరోజు మిధున్ రెడ్డి ని అక్రమ అరెస్టు చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తు న్న వైఎస్ఆర్సిపి నేతలే టార్గెట్ గా ఈ అక్రమ అరెస్టులు జరుగుతున్నాయ న్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి అక్రమ అరెస్ట్ అని అన్నారు. ఇప్పటివరకు కాకాణి గోవర్ధన్ రెడ్డి పై 17 అక్రమ కేసులు పెట్టి ఆయనకు బెయిల్ రాకుండా అక్రమంగా నిర్బంధిస్తున్నారని అన్నారు. అలాగే వైసిపి నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వల్లభనేని వంశీ కృష్ణమోహన్ రెడ్డి ని, ధనుంజయ రెడ్డి ని ఇలా అనేక మందిపై అక్రమ కేసులు పెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఇచ్చిన అబద్ధపు హామీలను ఆ పార్టీ దుర్మార్గాలను ఇంకెవరూ ప్రశ్నించకూడదు అన్న ఏకైక ఉద్దేశంతోనే ఈ అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటాలకు ప్రజల నుంచి విశేష మద్దతు లభిస్తుండడంతో ఎలాగైనా ఆ పార్టీ నేతలను ఇరుకున పెట్టాలని ఇలాంటి చర్యలకు తెలుగుదేశం పార్టీ దిగుతుందన్నారు.తెలుగుదేశం పార్టీ చేస్తున్న దుర్మార్గాలను అక్రమ అరెస్టులను ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే ప్రజలు రోడ్డెక్కి వారు చేస్తున్న అన్యాయాలు ప్రశ్నించే రోజు దగ్గరలోనే ఉందన్నారు.

## భక్తి శ్రద్ధలతో గంగమ్మతల్లికి పొంగళ్లు



**రాపూరు మేజర్ న్యూస్ :** జిల్లాలోని రాపూరు మండలంలో రాపూరు పంచాయతీ పరిధిలోని రామిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం ఉదయం గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి పొంగళ్లు నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తప్పెట్ల, కొమ్మలవాళ్ళ వాయిద్యలతో ఊరేగింపుగా ఆడవారు గంగమ్మతల్లి దగ్గరకు వచ్చి అమ్మవారికి పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం యాదవరాజుల ప్రత్యేకంగా చెప్పుకొనే కొమ్మలవాళ్ళ కథలతో విరతాళ్ళు కార్యక్రమంతో భక్తులను ప్రత్యేకంగా ఆకర్షించారు.

## పైపు లైను పగిలినా పట్టించుకోని పంచాయతీ పాలకులు, అధికారులు



**జలదంకి, మేజర్ న్యూస్:** జలదంకి పంచాయతీ పరిధిలోని ఉత్తరపు వీధిలో మంచినీరు సరఫరా చేసే పైపు లైను పగిలినా పంచాయతీ పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని అక్కడి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైపు లైను పగిలి నీరు వృథా అవుతుంది అనీ, మంచి నీటి సరఫరా ఆగినప్పుడు గుంతలో నీళ్లన్నీ పైప్ లైన్ లో కి వెళ్లి,ఆ మురికి నీరు కుళాయిలలో వస్తున్నాయని అక్కడి వాసులు చెపుతున్నారు. కలుషిత నీరు తాగటం వలన అతిసార వ్యాధి వస్తుందని ప్రజలు ఆందోళ న వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి పైపు లైను లీకేజీ లేకుండా చేయాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

## చికెన్ షాప్ ను ప్రారంభించిన కావలి ఎమ్మెల్యే.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణం వైకుంఠపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్వాలిటీ కట్స్ చికెన్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని నూతనంగా నిర్మించిన చికెన్ షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కావలి పట్టణ ప్రజలకు నాణ్యమైన చికెన్, మటన్, ఫిష్ ను సప్లై చేయాలని కస్టమర్ల మనసును గెలుచుకోవాలని ఎమ్మెల్యే కోరారు. షాపు ఓపెనింగ్ కి వచ్చిన ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాప్ యాజమాన్యం వారి కుటుంబ సభ్యులు, వైకుంఠపురం టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నికల్ ఓరియంటేషన్ కార్యక్రమం




**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణం స్థానిక మదురుపాడులో ఉన్న డి బి ఎస్ పాలిటెక్నిక్ కళాశాల ఓరియంటేషన్ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం దామిశెట్టి బాల సురేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇంజనీరింగ్ కళాశాల అనుబంధంగా పాలిటెక్నిక్ కళాశాల ఉండడం వలన ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని,విద్యార్థి ప్రథమ సంవత్సరము నుండి ఒక గమ్యాన్ని ఏర్పరచుకొని తన చదువును కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు ఆసక్తితో నే అన్ని విషయాలు నేర్చుకోగలరు అని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన అధ్యాపకుల ఆధుని క ల్యాబ్లు అందులో అందుబాటులో ఉన్నాయని ప్రతి విద్యార్థి ల్యాబ్లు లైబ్రరీ చక్కగా ఉపయోగించుకొని విద్యార్థులు మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని సూచించారు.అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు మాట్లాడుతూ,ప్రతి విద్యార్థికి ఉద్యోగ కల్పనా ద్యేయంగా కళాశాల పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాంశెట్టి మల్లికార్జున రావు, పరిపాలన అధికారి జి. రమేష్ బాబు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపక ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## రంగనాథుని నిత్య అన్నదానమునకు విరాళం

నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్ : నెల్లూరు నగరము రంగనాయకులపేటలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానము నందు నిత్య అన్నదానము ప్రారంభించుటకు నెల్లూరు నగరములోని గోమతి నగర్ వాస్తవ్యులు కె.రాజశేఖర్ రెడ్డి, శ్రీమతి పద్మజ రూ 50,116/-లు దేవస్థానమునకు విరాళం ఇచ్చినారు అని కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఆలయ అభివృద్ధి కి భక్తులు విరివిగా విరాళములు అందచేయాలని ఈ సందర్భంగా తెలిపారు.

## బదిలీపై వెళ్లిన సచివాలయ సిబ్బందికి సన్మానం



నెల్లూరు /సంగం మేజర్ న్యూస్: వెంగారెడ్డిపాలెం పంచాయతీ కార్యాలయంలో బదిలీ పై వెళ్లిన సచివాలయ సిబ్బందిని సర్పంచ్ ఆనం ప్రసాద్ రెడ్డి ఘనంగా సన్మానించారు. సచివాలయంలో పనిచేస్తున్న నలుగురు సిబ్బంది బదిలీపై వెళ్లడంతో వారిని పూలమాల శాలువాలతో ఘనంగా సర్పంచ్ సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయంలో వారు చేసిన సేవలను కొనియాడారు ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## హరి హర వీరమల్లు సినిమాను విజయవంతం చేయండి



నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్) : ప్రపంచవ్యాప్తంగా ఈనెల 23వ తేదీన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరి హర వీరమల్లు సినిమా చరిత్ర ఆధారంగా తెరకెక్కిందని ఈ సినిమాను జిల్లాలోని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు టోనీ బాబు, డిస్ట్రిబ్యూటర్ పవన్ గంగా, జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని ఎస్2 థియేటర్లో ఆదివారం సాయంత్రం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1780 సంవత్సరంలో జరిగిన చరిత్ర ఆధారంగా ఈ సినిమాను సినిమాను అత్యంత అద్భుతంగా డైరెక్టర్ జ్యోతి కృష్ణ తీశారన్నారు. ప్రధాన పాత్ర వీరమల్లు క్యారెక్టర్ లో పవన్ కళ్యాణ్ ను ఇప్పటివరకు ఎవరు చూడని విధంగా ఈ చిత్రంలో నటించారన్నారు. ఈ సినిమా మంచి బ్లాక్ బ్లాస్టర్ అవుతుందన్నారు. ఈ సినిమాకు నిర్మాతగా ఏఎం రత్నం వ్యవహరించారని కీరవాణి చక్కని సంగీతం అందించారని ప్రశంసించారు. పవన్ కళ్యాణ్ అభిమానులు జిల్లా ప్రజలు చరిత్రకు సంబంధించిన ఈ సినిమాను చూసి ఆదరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గంగాధర్, వెంకటేశ్వర్లు శివ, రాజారెడ్డి, ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటికి తెలుగుదేశం విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి





బుచ్చిరెడ్డిపాలెం,మేజర్ న్యూస్: నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి లతో కలిసి బుచ్చిరెడ్డి పాళెం చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో పాల్గొన్నారు. నియోజకవర్గ స్థాయి నాయకుడి దగ్గరి నుంచి గ్రామస్థాయి కార్యకర్త వరకు అందరి కష్టంతోనే లక్ష గడపల కార్యక్రమం విజయవంతం అయిందన్నారు చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి . ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు మాట్లాడుతూ... నాయకులు, కార్యకర్తల సమన్వయంతో సమష్టి కృషితో డోర్ టు డోర్ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందన్నారు. కార్యకర్తలు ఏదైనా ఇబ్బందులు ఉంటే తప్పకుండా ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని రావాలని, ఎవరూ అలగాల్సిన పనిలేదని ఆయన స్పష్టం చేశారు. తాము అందుబాటులో ఉండి నాయకులు, కార్యకర్తల సమస్యలకు తప్పకుండా పరిష్కారం చూపుతామన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...జెండా మోసే కార్యకర్తలు,నాయకుల కష్టంతో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా 1 లక్ష గడపలు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 80 శాతం అమలు చేశారని వివరించారు. బుచ్చి మండలంలో అత్యధికంగా 36 వేల ఇళ్లను పూర్తి చేసుకున్నామని చెప్పారు.గత ఐదేళ్లలో కార్యకర్తలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తమకు తెలుసని, వారికి తగిన గౌరవం తప్పకుండా ఉంటుందన్నారు. అలాగే కొత్తగా పార్టీలో చేరేవారితో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎవరూ అలగడం వంటివి చేసి చులకన కావొద్దని వివరించారు. తమ కోసం పనిచేసే వారిని ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటామని స్పష్టం చేశారు.పార్టీ నాయకుల మధ్య సయోధ్యకు, కార్యకర్తల సమస్యలు పరిష్కరించేందుకే కోఆర్డినేటర్లు పనిచేస్తున్నారన్నారు. కేడర్ అంతా నిత్యం ప్రజల్లో ఉండాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళితో పాటు వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, టిడిపి ముఖ్య నాయకులు మరియు టీడీపీ బూత్ కమిటీ కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





### ముఖ్యఅతిథిగా హాజరైన వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి

నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్) : నిండు ప్రాణాలను కాపాడేందుకు రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయని నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు ఆధ్వర్యంలో 6 డివిజన్ టిడిపి అధ్యక్షుడు కొండా ప్రవీణ్ శంకర్ లయన్స్ క్లబ్ నేతృత్వంలో నెల్లూరు నగరంలోని పప్పుల వీధి వైవిఎం హైస్కూల్లో మెగా వైద్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన లయన్స్ క్లబ్ నిర్వాహకు ఓలను ప్రశంసించారు. నిరుపేదల కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలతో పాటు మందులు అందించే మంచి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం టిడిపి నాయకులు కొండా ప్రవీణ్ శంకర్ మాట్లాడుతూ పేద ప్రజలకు తమ వంతుగా సేవలందించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారని అలాగే రక్తదాన శిబిరంలో కూడా పలువురు రక్తదానం చేశారన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీధర్ కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి వెంకటేశ్వర్లు, ఐ క్యాంపు చైర్మన్ ఆంజనేయులు స్థానిక తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలోని తొలి అడుగు కార్యక్రమం



వింజమూరు మేజర్ న్యూస్ : వింజమూరు లోని చల్లా బజార్ వెలమ బజార్ నందు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకుతెలుగు దేశం కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి ల ఆధ్వర్యములో ఇంటింటి కార్యక్రమం జరిగినది సంవత్సర పాలనలో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వింజమూరు మండల కో కన్వీనర్ మంచాల శ్రీనివాసులు నాయుడు దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి మాచర్ల శ్రీను జానాపురం కృష్ణతదితరులున్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు

### : సర్పంచ్ తోకల రామచంద్ర



సీతారామపురం మేజర్ న్యూస్ : అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని నెమ్మర్లదిన్నె సర్పంచ్ తోకల రామచంద్ర పేర్కొన్నారు. ఆదివారం నాడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండలంలోని నెమళ్లదిన్నె గ్రామంలో టీడీపీ నాయకులు దాసరి తిరుపాలు తో కలిస సుపరిపాలనలో తొలిఆడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుత ఉన్నాయా, పాలన ఏలా ఉందని తెలుసుకుని ప్రజలకు అవగాహన కల్పించారు.. ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# మా కడుపులు కొట్టొద్దు.. మానవహారం నిర్వహించిన కార్మికులు





**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్ :** గత ఎనిమిది రోజులుగా మునిసిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె పోరాటంలో భాగంగా ఏపీ మునిసిపల్ వర్కర్స్ , ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నెల్లూరు సిటీ గాంధీ బొమ్మ సెంటర్ లో మానవహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుతగా స్వతంత్ర పార్కు నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చిన కార్మికులు అనంతరం చేయి చేయి పట్టుకుని గాంధీ బొమ్మ సెంటర్లో మానవహారం నిర్మించారు. తమ సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నెల్లూరు నగర గౌరవ అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మరియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే పెంచల నరసయ్య లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు ఆంధ్రప్రదేశ్ కు వచ్చాయి అంటే పారిశుధ్య కార్మికుల శ్రమ కారణమని ప్రకటించడం పాలనలో దానికి విరుద్ధంగా వ్యవహరించడం విచిత్రంగా ఉన్నదని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఒకవైపు శాలువాలు కప్పుతూ మరొకవైపు కార్మికుల కడుపు కొట్టి కాంట్రాక్టర్ల జేబులు నింపడం కోసం టెండర్లు పిలిచే చర్యలకు పూనుకున్నారన్నారు. జీవితం మొత్తం చాకిరీ చేయించుకుని వృద్ధాలు మలమూత్రాలు వైరస్ల మధ్య కార్మికులు తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడితే 60 సంవత్సరాలు నిండా అనే నెపంతో ఒక్క రూపాయి కూడా బెనిఫిట్ ఇవ్వకుండా నిర్దాక్షిణ్యంగా పనిలో నిలిపివేయడం ఎంత మేరకు సమంజసం అని విమర్శించారు. ఇంజనీరింగ్ కార్మికుల జీతాల పెంపు కోసం గత ప్రభుత్వ హయాంలోనే జీవోలు ఉన్నాయని వాటిని అమలు చేసేందుకు సమ్మె చేయాల్సి రావడం విచారకరమని అన్నారు.

తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో వివిధ యూనియన్లు, ప్రజా సంఘాలు వివిధ రాజకీయ పక్షాలను కలుపుకొని ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ నాయకులు సుధాకర్, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆర్ ఎం సునీల్ కుమార్, తాళ్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జలదంకి లో అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం



**జలదంకి, మేజర్ న్యూస్:** నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం జలదంకి మండలం కి సంబంధించిన అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం గడ్డం మాల్యాద్రి అధ్యక్షతన జలదంకి సిపిఎం పార్టీ ఆఫీసులో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. తిరుపతిరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు జీవి ప్రసాద్, నెల్లూరు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ శంకరయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితుల అంశాన్ని మ్యానుఫెస్టోలో పెట్టడం రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి, అగ్రిగోల్డ్ ఆసుల్ని వెరిఫికేషన్ ప్రక్రియని మొదలు పెట్టడం మంచి పరిణామమని అందుకు కూటమి ప్రభుత్వానికి అసోసియేషన్ తరపున అభినందనలు తెలియజేశారు అయితే ఈ సమస్య త్వరగా పరిష్కారం అవ్వాలంటే స్పెషల్ కోర్టు అవసరమని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం తెలియజేసింది అన్నారు. గతంలో లాగా కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా త్వరలో ఈ సమస్యని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒకవేళ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే అసోసియేషన్ గా మరొక ఉద్యమం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆ దిశగా ప్రభుత్వం అసోసియేషన్ ని నడపొద్దు అని విజ్ఞప్తి చేశారు. తప్పని పరిస్థితుల్లో ఉద్యమం చేయాల్సి వస్తే రాష్ట్రంలో ఉన్నటువంటి అగ్రిగోల్డ్ బాధితులు అందర్నీ మమేకం చేసుకుని మరో ఉద్యమం చేయడానికి అయినా అసోసియేషన్ వెనుకాడదని తెలియజేశారు. ప్రభుత్వం స్పెషల్ కోర్టును వెంటనే ఏర్పాటు చేయాలని, సిఐడి వారిని ఒక సిట్ గా ఏర్పాటు చేయాలని త్వరగా వేలం వేసి బాధితులకి డబ్బులు చెల్లించడం లేదా బాధితులకు భూములు ఇచ్చి అయినా సమస్యను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వానికి కోరారు. గతంలో కంపెనీ వేసినటువంటి రియల్ ఎస్టేట్ వెంచర్లు భూములు కొనుక్కొని రిజిస్ట్రేషన్ చేపించుకున్నటువంటి వారిని అటాచ్మెంట్ నుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమస్యలపై ప్రభుత్వం త్వరగ ముందుకు రావాలని ఒక కాల పరిమితి లో సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అలా కాని పక్షంలో అసోసియేషన్ మరో పోరాటం చేయడానికి కూడా సిద్ధంగా ఉందని తెలియజేశారు.

# కల నిజమవుతున్న వేళ



**కలిగిరి /వింజమూరు మేజర్ న్యూస్ :** కలిగిరి మండలం అట్టువారిపాలెం గంగిరెడ్డిపాలెం గ్రామాల మధ్య ఉన్న వాగుకు ఎన్నో ఏళ్లుగా వంతెన నిర్మించాలని కలలుగన్న మా గ్రామస్తుల కళ నిజం కానుంది గతంలో ఎంతోమంది ఎమ్మెల్యేలు రాగా వారందరి దృష్టికి సమస్యను తెలియజేసిన పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్తులు అంటున్నారు కొద్దిపాటి వర్షానికి ఆ వాగు ప్రవహిస్తూ రెండు గ్రామాల మధ్య రాకపోకలను నిలిపివేస్తుంది బట్టువారిపాలెం నుండి అనేకమంది పాఠశాలకు వెళ్లే విద్యార్థులు పనిమీద వింజమూరుకు వెళ్లే గ్రామస్తులు ఉంటారు అంతేగాకుండా అత్యవసర పదార్థాలైన పాలు పండ్లు కూరగాయలను తీసుకెళ్లేందుకు ఆ సమయంలో వీలయ్యేది కాదు మన చేత అనేక ఇబ్బందులకు గురయ్యేవాళ్లు ప్రధాన రహదారి రంగరెడ్డి పాలెం మీదుగా ఉంది గనుక ఆ గ్రామస్తులకు కొంత లేరా సౌకర్యంగా ఉన్నప్పటికీ ఈ గ్రామానికి రావాలంటే ఎంతో ఇబ్బందులు పడేవారు ప్రస్తుతం సర్పంచ్ ఎస్ మాధవ సర్వ తీసుకుని పలుమార్లు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లి వంతెన మంజూరుకు కృషి చేశారు ఆయన కృషి ఫలితమే ఎమ్మెల్యే స్పందించి వెంటనే సుమారు కోటి 50 లక్షల కువంతెన మంజూరు చేయించారు వంతెన పనులను ప్రారంభించడంతో ఆ గ్రామాల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి టియుసిసి రాష్ట్ర కమిటీ అండగా ఉంటుంది రాష్ట్ర అధ్యక్షులు డివిఎస్ రాజు.




**కావలి మేజర్ న్యూస్ :** కావలి పట్టణంలో నేతాజీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం ఆదివారం శ్రీనివాస కళ్యాణ మండపంలో నిర్వహించారు. కేంద్రకమిటీసభ్యులు టి.రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా డివిఎస్ రాజు హాజరయ్యారు. అనంతరం రాజు మాట్లాడుతూ, సంఘటిత అసంఘటిత రంగంలో ఉన్న కోట్లాదిమంది కార్మికులకు అండగా టియుసిసి జాతీయ గుర్తింపు పొందిన ప్రధాన కార్మిక సంస్థగా వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ అనుబంధ సంస్థగా టీయూసీసీ జాతీయ స్థాయిలో పనిచేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 1925 బ్రిటిష్ ప్రభుత్వం పై పోరాడి ఎన్నో ఎంతో మంది ప్రాణాలు అర్పణంగా పెట్టి సాధించుకున్న కార్మిక చట్టాలను కూడా ప్రస్తుత ప్రభుత్వం తొలగిస్తుందని వందేళ్ళ కార్మిక ఉద్యమ చరిత్రలో కార్మికులకు చట్టబద్ధ రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవు తున్నాయని ప్రభుత్వాలు ప్రవేక్తీకరణను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ పారిశ్రామికర ణను చేసేందుకు సర్వ ప్రయత్నాలు చేస్తుందని కార్మిక కార్మికులు చట్టబద్ధ రక్షణకై కార్మికుల హక్కుల రక్షణకై టియుసిసి కట్టుబడి ఉందని అన్నారు. ఈ సమావేశంలో నేతాజీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక జరిగినది. గౌరవాధ్యక్షులుగా డివిఎస్ రాజు అధ్యక్షులు కే.ఏసు, ఉపాధ్యక్షులు గా సెట్టుపల్లి మనోహర్ ప్రధాన కార్యదర్శిగా శెట్టిపల్లి రవి, జాయింట్ సెక్రెటరీగా భానుప్రకాష్, ట్రెజరర్ చెట్టుపల్లి ఆదిలక్ష్మి, జాయింట్ ట్రెజరీ శెట్టిపల్లి ఎలమందయ్య, కావలి ఆదిశేషయ్య, కమిటీ సభ్యులు రేవతి వెంకయ్యమ్మ, బుజ్జమ్మ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# వాకర్ సభ్యుడు శ్యామ్ సుధాకర్ జన్మదిన వేడుకలు.

బోగోలు మేజర్ న్యూస్: బిట్రగుంట రైల్వే క్రీడామైదానంలో బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు మర్రి శ్యామ్ సుధాకర్ బోగోలు మండలం కోవూరుపల్లి సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఆయన జన్మదిన వేడుకలను క్రీడా మైదానం నందు వాకర్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా వర్కర్స్ సభ్యులకు పోషక విలువలు కలిగి పోషకాహారాన్ని స్టార్ ఫ్రెండ్స్ శ్యామ్, తిరుమల, అనిల్, రాజీవ్ ఆధ్వర్యంలో అందించారు. పుట్టినరోజు సందర్భంగా శ్యాం సుధాకర్ క్రీడా మైదానంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిట్రగుంట బ్రోకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఏఎంసీ చైర్మన్ అలేఖ్యను సన్మానించిన ది కిరాణా మర్చంట్ అసోసియేషన్.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో నూతనంగా ఎంపికైన ఏఎంసి చైర్మన్ శనివారం కిరాణా మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బలస ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు వారి గృహానికి వెళ్లి సేవతో సత్కరించి ఘనంగా శుభాభినందనలు తెలిపారు. అలాగే ఆర్యవైశ్యులు మాట్లాడుతూ, కావలి నియోజకవర్గం కావలి ఆర్యవైశ్య లను అన్ని విధాల ఆదుకుంటూ గౌరవాన్ని అందిస్తున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ఆర్యవైశ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# హెల్త్ ఆఫీసర్ గా కనకాద్రి

**నెల్లూరు, కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ గా డాక్టర్ కనకాద్రిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఉన్న హెల్త్ ఆఫీసర్ చైతన్య డిప్యూటేషన్ కాలం సోమవారంతో ముగియడంతో ఆ స్థానంలో డాక్టర్ కనకాద్రిని హెల్త్ ఆఫీసర్ గా నియమించారు. ఆయన గతంలో జిల్లా మలేరియా అధికారిగా ఉత్తమ సేవలు అందించి ఉన్నారు. నగరపాలక సంస్థలో ఎంతో కీలకమైన హెల్త్ ఆఫీసర్ పోస్టు కి డాక్టర్ కనకద్రి ని నియమించారు. ఆయన నెల్లూరు నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ గా మంగళవారం బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని శానిటరీ అధికారులు తెలిపారు.

# కామాక్షమ్మకు ఆషాడమాస సారె సమర్పించిన వేమిరెడ్డి దంపతులు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్ న్యూస్:** జొన్నవాడలో వెలిసిన శ్రీ మల్లికార్జున సమేత కామాక్షితాయి అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి దంపతులు ఆషాడ మాస సారె సమర్పించారు. ఆదివారం అమ్మవారి ఆలయానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం సారెను తలపై మోసుకుంటూ ఆలయంలో అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా శాకంబరీ అలం కారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేమిరెడ్డి దంపతులు వేదాశీర్వాదాలు అందుకుని, అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే.. పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమం

- నియోజకవర్గంలో తల్లికి వందనం ద్వారా 32,749 మంది తల్లులకు లబ్ది
- దీపం కనెక్షన్ ద్వారా 42,383 మంది అక్కచెల్లెమ్మలకు 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం
- నియోజకవర్గంలో 39,464 మందికి ఎన్టీఆర్ భరోసా ద్వారా ప్రతినెల పింఛన్లు పంపిణీ
- ఉదయగిరి మేజర్ పంచాయతీలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో వైసీపీని గెలిపిస్తే మళ్లీ అధోగతి పాలవుతారని, పురోగతి ఉండదని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని ఉదయగిరి మేజర్ పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలం, గ్రామ నాయకుల నాయకత్వంలో, క్లస్టర్, యూనిట్, ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్ల సారథ్యంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందజేశారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామం, వ్యక్తిగత సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అనుభవ రాహిత్యంతో సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉన్న వాలంటరీ వ్యవస్థను రద్దు చేసినప్పటికీ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సచివాలయం, పంచాయతీ సిబ్బందితో సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందిస్తున్నారని తెలిపారు. ప్రతి నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం 36 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చుచేస్తుందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యా వ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. తల్లికి వందనం ద్వారా తల్లులు ఖాతాలకు నేరుగా 13 వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం లాగా ఒక్క విద్యార్థికి కాకుండా ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అంతమందికి 13 వేల అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని తెలిపారు. నియోజకవర్గంలో 32,749 మంది విద్యార్థులకు తల్లికి వందనం వర్తించిందని తెలిపారు. వీరు కాకుండా ఒకటవ తరగతి పదవ తరగతి చదివిన విద్యార్థులకు, వర్తించాల్సి ఉందన్నారు. వీరందరి తల్లుల ఖాతాలకు నేరుగా 13 వేల వంతన జమ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా ద్వారా 39,464 మందికి ప్రతినెల ఒకటో తేదీన వాలంటీర్ వ్యవస్థ లేకుండానే పింఛన్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. దీనికిగాను నియోజకవర్గంలో ప్రతినెల ప్రభుత్వం ద్వారా 17 కోట్ల 64 లక్షల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు అందజేయడం జరుగుతుందన్నారు. దీపం కనెక్షన్ ద్వారా నియోజకవర్గంలోని 42,383 మంది ఆడపడుచులకు ఏడాదిలో మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు కూటమి ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఇవి కాకుండా ఈ నెల నుండి రైతన్నల కోసం అన్నదాత సుఖీభవ పేరుతో 3 విడతలుగా ఏడాదికి 20 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. మొదటి విడత 6 వేలు, రెండో విడత 6 వేలు, మూడో విడత 8 వేల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు.

ఆగస్టు 15 నుండి అక్క చెల్లెమ్మల కోసం జిల్లావ్యాప్తంగా తిరిగేందుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వానికి మీరందరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలియజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, నాయకులు ఎస్కే రియాజ్, షాప్రుద్దీన్, బొజ్జ నర్సింహులు, నల్లిపోగు రాజా, నల్లిపోగు నరసింహులు, మట్ల రామలక్ష్మణులు, ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతి, తదితరులు ఉన్నారు.

# మిథున్‌రెడ్డి అరెస్ట్ అక్రమం : మేకపాటి విక్రమ్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్ట్ రాజకీయ కక్ష సాధింపు చర్య అని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని, వైఎస్సార్సీపీని ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉందని, రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు, అక్రమ అరెస్ట్‌లు లేని లిక్కర్ స్కామ్‌ను సృష్టించి అరెస్ట్‌లు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇది ఇంకా కొనసాగితే ఏ మాత్రం సహించబోమని ప్రభుత్వ తీరును కచ్చితంగా ప్రజల్లో ఎండగడతామని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ కక్షపూరిత రాజకీయాలు తారాస్థాయికి చేరుతున్నాయన్నారు. వ్యక్తులను ముందుగానే టార్గెట్ చేసుకుని లేనిపోని ఆరోపణలతో పచ్చ మీడియాలో రాయిస్తారని, ఆ తర్వాత అతనే మాస్టర్ మైండ్ అంటూ చుట్టూ కథ అల్లుతారన్నారు. దానికి అనుగుణంగా కొంతమంది వద్ద భయపెట్టి స్టేట్‌మెంట్‌లు తీసుకుంటున్నారని, అలా ఇరికించి జైల్లో వేసే ప్రయత్నాలు చేస్తున్నారని మేకపాటి పేర్కొన్నారు. దానిలో భాగంగానే తమ ఎంపీ మిథున్ రెడ్డిపై కేసు నమోదు చేశారన్నారు. అవినీతి జరిగిందా.. లేదా.. అనేది ప్రజలకు తెలుసని, ప్రభుత్వ ఆధ్వర్యంలో షాపులు నడిస్తే, ఇక అవినీతి ఎక్కడ నుంచి వస్తుందని ఆయన ప్రశ్నించారు. ఏమీ లేని కేసులో ఇప్పుడు అందర్నీ అరెస్టులు చేస్తూ ఇబ్బంది పెడుతున్నారన్నారు. వైస్సార్సీపీ నాయకులను అరెస్ట్ చేసి భయపెట్టాలని చూస్తున్నారన్నారు. నిజాలు నిధానంగానైనా బయటకు రాకమానదని, త్వరలోనే ప్రజలు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు.





## కామాక్షమ్మకు ఆషాడమాస సారె సమర్పించిన వేమిరెడ్డి దంపతులు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జొన్నవాడలో వెలిసిన మల్లికార్జున సమేత కామాక్షితాయి అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి దంపతులు ఆషాడ మాస సారె సమర్పించారు. ఆదివారం అమ్మవారి ఆలయానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం సారెను తలపై మోసుకుంటూ ఆలయం లో అమ్మవారికి సమర్పించారు. శాకంబరీ అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేమిరెడ్డి దంపతులు వేదాశీర్వాదాలు అందుకుని, అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583

# రియల్ ఎస్టేట్ వ్యాపారి మోసం

**తండ్రి కొడుకుల దగ్గర 10 లక్షలు తీసుకున్న రియల్టర్**
**ఎస్పీకి ఫిర్యాదు చేస్తాననడంతో.. తిరిగి ఇచ్చిన వైనం**



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, ప్రముఖ రాజకీయ నాయకుడు అక్రమంగా కోట్లకు పడగలెత్తిన వ్యక్తి.. కావలి పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలో అగ్రగామిగా ఉన్న ఒక వ్యక్తి.. ఫేక్ డాక్యుమెంట్లను సృష్టించి లేఅవుట్లు వేసి ప్రజలకు అమ్మడం జరిగింది. అయితే ప్లాట్లను వచ్చి కొనుగోలు చేసేందుకు వచ్చిన తండ్రీ, కొడుకులు ఇద్దరు రెండు ప్లాట్లకు అడ్వాన్స్‌డ్‌గా రూ.10 లక్షలు ఇచ్చారు. అనంతరం వారు ఆ ప్లాట్లను విచారించగా.. అవి ఫేక్ ప్లాట్లు అని తెలుసుకొని ఆ వ్యాపారి దగ్గరకు వెళ్లి మా అడ్వాన్స్ మాకు తిరిగి ఇచ్చేయండి.. అని చెప్పడంతో, ఆ వ్యాపారి కొద్ది రోజులుగా తిప్పుకొని 'ఇస్తానులే..చేస్తానులే' అని మాటలు చెప్పి వారిని పంపిస్తూ వచ్చారు. అడ్వాన్స్ తిరిగి ఇవ్వకూడదనే ఉద్దేశంతో ఆ వ్యాపారి ఉండగా.. ఎలాగైనా సరే వారి నుంచి డబ్బులు తీసుకోవాలని తండ్రీ కొడుకులు ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. చివరికి డబ్బులు ఇవ్వకపోవడంతో తండ్రీకొడుకులు ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని చెప్పడంతో, ఆ వ్యాపారం వెనక్కి తగ్గి వారి 10 లక్షల రూపాయలు ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఉన్నతాధికారులు ఎవరైనా రియల్ ఎస్టేట్ వ్యాపారి దగ్గర ప్లాట్లు కొనుగోలు చేసేటప్పుడు అన్ని అనుమతులు సక్రమంగా ఉన్నాయా.. లేవా.. అని సరి చూసుకోవాలని, ఎవరైనా ఇలాంటి అక్రమాలకు పాల్పడితే ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయాలని, ఉన్నతాధికారులు ఒక సందేశాన్ని పంపించినట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ ఈ అక్రమ లేఅవుట్ల వేసి వ్యాపారం చేసి ప్రజలను మోసగిస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజా సంఘాలు కోరారు. అలాగే ఇటువంటి బాధితులు ఎవరైనా ఉంటే ఉన్నత అధికారులకు ఫిర్యాదులు చేస్తే మోసపోయిన డబ్బు తిరిగి వస్తుందని ప్రజలు ఆశతో ఉన్నట్లు సమాచారం.